# Talking about Professions / Occupations

మనని మనం పరిచయం చేసుకుంటున్నప్పుడు, మన వృత్తి గురించి చెబుతాం. అదెలాగో చూద్దాం.

My occupation is agriculture.

మనం మన వృత్తి చెప్పేటప్పుడు నా వృత్తి ఇది అని కూడా చెప్పవచ్చు. ఇలా మనం ఇంకొకరి వృత్తి కూడా చెప్పవచ్చు.

His occupation is business.

మన బంధువులు పేర్లు చెప్పేటప్పుడు వాళ్లు మనకి ఏమౌతారోచెప్పాక వాళ్ల వృత్తి చెప్పాలి. తెలుగులో మాట్లాడేటపుడు మా తండ్రి యొక్క వృత్తి ఇది అని చెబుతాం. ఇంగ్లిష్‌లో చెప్పేటప్పుడు 'యొక్క' అనే అర్థాన్ని తెలియజేయడానికి apostrophe ని వాడాలి.

e.g. :

My father's occupation is agriculture.
My brother's occupation is business.

కొన్ని సందర్భాల్లో గతం గురించి మాట్లాడుతాం. గతంలో మనం కలిసిన వ్యక్తి గురించి లేదా చనిపోయిన వ్యక్తి గురించి మాట్లాడేటపుడు వాక్యంలో wasని వాడతాం.

e.g. : I had an uncle. He was a doctor

(నాకు ఒక అంకుల్ ఉండేవారు. ఆయన డాక్టరు)

గతం గురించి మాట్లాడేటపుడు కొన్ని సందర్భాల్లో ఒక వ్యక్తి వృత్తి అది కాదు అని చెప్పాల్సి ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో వాక్యంలో was not ని వాడతాం.

e.g. : My uncle was a doctor. He was not an engineer

(మా అంకుల్ డాక్టర్‌గా ఉండేవారు. అతను ఇంజినీర్ కాదు)

ఇలా గతం గురించి మాట్లాడేటపుడు ఒకరి వృత్తి అదేనా అని అడగడానికి wasని వాడి తర్వాత he లేదా sheని వాడి ఆ తర్వాత ఆ వ్యక్తి వృత్తి చెప్పి ప్రశ్న అడుగవచ్చు.

e.g. : Was he a doctor? (అతను డాక్టరుగా ఉండేవారా?)

గతం గురించి మాట్లాడేటపుడు ఒకరి వృత్తి అది కాదా అని అడగడానికి wasని వాడి తర్వాత he లేదా sheని వాడి ఆ తర్వాత notని వాడి తర్వాత ఆ వృత్తి చెప్పవచ్చు.

e.g. : Was he not a doctor?

(అతను డాక్టరుగా ఉండేవారు కాదా?)

భవిష్యత్ గురించి మాట్లాడేటపుడు భవిష్యత్‌లో మనవృత్తి ఫలానా వృత్తిగా ఉంటుందని చెప్పడానికి వాక్యంలో ముందు I ని వాడి, ఆ తర్వాత will be ని, తర్వాత ఆ వృత్తిని చెప్పవచ్చు.

e.g. : I will be a doctor. (నేను డాక్టరవుతాను)

ఇలా ఇంకొకరి వృత్తి గురించి కూడా చెప్పవచ్చు.

e.g. : He will be a doctor. (అతను డాక్టరు అవుతాడు)

She will be a doctor (ఆమె డాక్టరు అవుతుంది)

They will be doctors (వాళ్లు డాక్టర్లవుతారు)

భవిష్యత్‌లో మన వృత్తి ఫలానా వృత్తిగా ఉండదని చెప్పడానికి వాక్యంలో ముందు Iని వాడి, ఆ తర్వాత won't beని వాడి, తర్వాత ఆ వృత్తిని చెప్పవచ్చు.

e.g. : I won't be a doctor. (నేను డాక్టర్‌గా ఉండను)

ఇలా మనం ఇంకొకరి వృత్తి గురించి కూడా చెప్పవచ్చు.

e.g. : He won't be a doctor.(అతను డాక్టరుగా ఉండడు)

She won't be a doctor (ఆమె డాక్టరుగా ఉండదు)

They won't be doctors (వాళ్లు డాక్టర్లుగా ఉండరు)

భవిష్యత్‌లో మన వృత్తి ఫలానా వృత్తిగా ఉంటుందా అని అడగడానికి వాక్యంలో ముందు willని వాడి, ఆ తర్వాత Iని వాడి, తర్వాత beని వాడి, తర్వాత ఆ వృత్తిని చెప్పవచ్చు.

e.g. :

Will I be a doctor? ( నేను డాక్టరు అవుతానా?)

ఇలా ఇంకొకరి వృత్తి గురించి కూడా అడగవచ్చు.

e.g. :

Will he be a doctor? (అతను డాక్టరు అవుతాడా?)

Will she be a doctor? (ఆమె డాక్టరు అవుతుందా?)

Will they be doctors? (వాళ్లు డాక్టర్లుగా ఉంటారా?)

భవిష్యత్‌లో మన వృత్తి ఫలానా వృత్తిగా ఉండదా అని అడగడానికి వాక్యంలో ముందు won'tని వాడి, ఆ తర్వాత Iని వాడి, తర్వాత beని వాడి, తర్వాత ఆ వృత్తిని చెప్పవచ్చు.

e.g. : Won't I be a doctor? (నేను డాక్టరు అవనా?)

ఇలా ఇంకొకరి వృత్తి గురించి కూడా అడగవచ్చు.

e.g. :

Won't he be a doctor? (అతను డాక్టరు అవుతాడా?)

Won't she be a doctor? (ఆమె డాక్టరు అవుతుందా?)

Won't they be doctors? (వాళ్లు డాక్టర్లుగా ఉండరా?)

ఇదే విధంగా మనం బహువచనం గురించి మాట్లాడేటప్పుడు వాళ్ల వృత్తి అది కాదా అని అడగడానికి ప్రశ్నలో ముందు "Are"ని తర్వాత "they"ని ఆ తర్వాత not వాడి, తర్వాత వాళ్ల వృత్తిని చెప్పాలి.

e.g. : Are they not doctors? (వాళ్లు డాక్టర్లు కాదా?)

ఈ ప్రశ్నల్ని ఇంకో రకంగా అడగవచ్చు. ఇలా అడిగితే కూడా అదే అర్థం వస్తుంది.

e.g. : Aren't we doctors? (మేము డాక్టర్లం కామా?)

Aren't they doctors? (వాళ్లు డాక్టర్లు కాదా?)

ఈ ప్రశ్నల్ని ఇంకో రకంగా కూడా అడగవచ్చు.

e.g. : They are doctors. Aren't they? (వాళ్లు డాక్టర్లు కాదా?)

వృత్తి గురించి చెప్పేటప్పుడు కొన్ని సందర్భాల్లో తప్పులు చేస్తూ ఉంటాం. వాటిని చూద్దాం.

| ఇలా చెప్పకూడదు. | ఇలా చెప్పాలి. |
|---|---|
| I engineer. | I am an engineer. |
| I am doctor. | I am a doctor. |
| Myself is doctor. | I am a doctor. |
| He is businessman? | Is he a businessman? |
| Hers occupation is business. | Her occupation is business. |

*-English Academy*

SAKSHI